కేలండర్‌ ఆవిష్కరణ



బోడుప్పల్‌: విశ్వ విరాట్‌ గౌరవ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కేలండర్‌ను సంఘం అధ్యక్షుడు చిలకుర్తి కనకాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలని సూచించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పడకంటి నర్సింహాచారి, కోశాధికారి మద్దోజ్‌ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు



ఉర్సు ఉత్సవాల్లో గ్రేటర్‌ కాంగ్రెస్‌ నేత అనిల్‌కుమార్‌

మల్లాపూర్‌: నాచారం జాన్‌పాషా దర్గాలో హజరత్‌ సయ్యద్‌ జాంపాక్‌ షహీద్‌ ఉర్సు ఉత్సవాల్లో మల్లాపూర్‌ కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డి, హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్‌ ప్రభుదాస్‌, గ్రేటర్‌ కాంగ్రెస్‌ నేత నెమలి అనిల్‌కుమార్‌ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం చిల్లా హజ్రత్‌ జాన్‌ఫక్‌ షహీద్‌ అశ్వీరాదం తీసుకున్నారు. దర్గా కమిటీ అధ్యక్షుడు గౌస్‌ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీ మంద జగన్నాథంకు నివాళి

కాప్రా: నాగర్‌కర్నూలు మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతిపై ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం ప్రకటించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వెలుగు గుట్ట అమ్మవారి బోనాలు



అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

ఉప్పల్‌: కురుమ సంఘం ఆధ్వర్యంలో వెలుగు గుట్ట భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, వెలుగుగుట్ట అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రముఖ ఒగ్గు కళాకారుడు శ్రీకాంత్‌ బృందం ఒగ్గు కథలను ఇంపుగా చెప్పారు. డోళ్లు, నృత్యాలు, చేస్తూ.. అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కురుమ సంఘం ప్రతినిధులు గొరిగే కృష్ణ, మల్లేష్‌, వెంకటేష్‌, జన్ని రఘు, బర్ల కృష్ణ పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయొద్దు



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న విప్‌ ఆది శ్రీనివాస్‌

ఉస్మానియా యూనివర్సిటీ: విద్యార్థులు సమయాన్ని వృథా చేయకూడని ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ పేర్కొన్నారు. సోమవారం ఓయూ జేఏసీ కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 కొత్త సంవత్సరంలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్‌ కొత్తపల్లి తిరుపతి, రాజేందర్‌, శ్రీనివాస్‌, ప్రశాంత్‌, రాజు, శ్రీకాంత్‌, దేవదాస్‌, రవి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే శ్రీరామ ట్రస్ట్‌ లక్ష్యం

అంబర్‌పేట: ఆకలితో ఉన్న నిరుపేదల కడుపు నింపడానికి శ్రీరామదూత చారిటబుల్‌ ట్రస్ట్‌ లక్ష్యంగా పని చేస్తుందని ట్రస్ట్‌ ప్రతినిధులు, శ్రీకాంత్‌, కాశేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణలు తెలిపారు. సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ట్రస్ట్‌ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద పేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. సమయానికి పట్టెడన్నం దొరకని వారికి తమ ట్రస్ట్‌ అన్నదానం చేయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. సోమవారం 500కు పైగా ఆహార ప్యాకెట్లను పేదలకు అందించామన్నారు. త్వరలో పేదలకు అవసరమయ్యే మందులు ఉచితంగా అందిస్తామన్నారు.



భరత నాట్య ప్రదర్శనతో కళాకారులు



ఉప్పల్‌ మినీ శిల్పారామంలో హరిదాసుల సందడి



గాలిపటం ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌



మల్లాపూర్‌ వాకర్స్‌ ఆధ్వర్యంలో భోగి మంటలు

భోగి మంటలు.. సంక్రాంతి ముగ్గులు

ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ పరిధిలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. సోమవారం కాలనీల్లో భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కథలు ఆకట్టుకున్నాయి. ఇళ్ల ముందు సంక్రాంతి ముగ్గులతో పాటు వినూత్నంగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది కూరగాయల వ్యర్థాలతో ముగ్గులు వేశారు. పలువురు నేతలు చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ బృందం.



పతంగులు పంపిణీ చేసిన ఎండీ ఉస్మాన్‌



రంగవల్లులతో చిన్నారులు



సైనిక్‌ విహార్‌ కాలనీలో..



ఉమాచంద్రమౌళేశ్వర ఆలయం వద్ద..



అల్వాల్‌లో కూరగాయల వ్యర్థాలతో ముగ్గులు



చిన్నారులకు పతంగుల పంపిణీ

గోదాదేవి రంగనాథస్వామి కల్యాణమహోత్సవం



గోదాదేవి కల్యాణం



రామంతాపూర్‌ : రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం గోదాదేవీ రంగనాథ స్వామి కల్యాణమహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఫౌండర్‌ ట్రస్ట్‌ మెంబర్‌ కోట్ల నరసింహారెడ్డి, కార్య నిర్వాహణాధికారి విజయభారతి శంకర్‌, ప్రధాన అర్చకులు తిరుపతి, ఆచార్యులు శేష చార్యులు, సీతారామచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పూస సత్తయ్య, భాస్కర్‌, అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌: టెంపుల్‌ అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ వంశపారపార్య చైర్మన్‌ రాజాసంజయ్‌ గోపాల్‌ సైన్సర్‌, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మఠం వీరేశం ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, సురేందర్‌, సామాజిక కార్యకర్తలు వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, రాము, రాజ నర్సింహారెడ్డి, రాజు, స్వామి తదితరులున్నారు.

ఉప్పల్‌: ఉప్పల్‌ స్వరూప్‌నగర్‌ కరిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారి కల్యాణానికి హాజరయ్యారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయ ధర్మకర్త కందాడి శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, స్థానికులు పాల్గొన్నారు.



స్వరూప్‌నగర్‌లో..

నైపుణ్యత సాధిస్తేనే ఉన్నత శిఖరాలకు చేరువ

కుషాయిగూడ: నైపుణ్యతను సాధించినప్పుడే ఉన్నత అవకాశాలు సొంతం అవుతాయని ఎన్‌టీపీసీ సీజీఎం చందన్‌కుమార్‌ సమంత అన్నారు. రామగుండం ఎన్‌టీపీసీ సహకారంతో చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ 'సెంట్రల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ పెట్రో కెమికల్స్‌ ఇంజినీరింగ్‌ అండ్‌ టెక్నాలజీ' (సిపెట్‌)లో ప్లాస్టిక్‌ ఉత్పత్తులపై 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సోమవారం సర్టిఫికెట్లతో పాటు ప్లేస్‌మెంట్‌ పత్రాలను అందజేశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సిపెట్‌ పనితీరు అభినందనీయమన్నారు. సిపెట్‌ మేనేజర్‌ ఆంజనేయశర్మ, ఎన్‌టీపీసీ ఏజీఎం బిజయ్‌కుమార్‌ పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎన్‌టీపీసీ, సిపెట్‌ అధికారులు

బీజేపీ డివిజన్‌ అధ్యక్షుల నియామకం



అజయ్‌రెడ్డి, మచ్చబొల్లారం



శ్రీధర్‌రెడ్డి, వెంకటాపురం



మునుగంటి రాంప్రదీప్‌

అల్వాల్‌: బీజేపీ మచ్చబొల్లారం డివిజన్‌ అధ్యక్షుడిగా కందాడి అజయ్‌రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మచ్చబొల్లారం డివిజన్‌ పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవీ బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర నేతలు, జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటాపురం డివిజన్‌ అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి..

బీజేపీ వెంకటాపురం డివిజన్‌ అధ్యక్షుడిగా గోగూరి శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ.. వెంకటాపురం డివిజన్‌ పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బాధ్యత అప్పగించిన అదిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

మీర్‌పేట్‌, హెచ్‌బీకాలనీ అధ్యక్షుడిగా రాంప్రదీప్‌..

కుషాయిగూడ: బీజేపీ మీర్‌పేట్‌, హెచ్‌బీకాలనీ డివిజన్‌ పార్టీ అధ్యక్షుడిగా హెచ్‌బీకాలనీకి చెందిన మునుగంటి రాంప్రదీప్‌ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన గతంలో డివిజన్‌ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.